విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

క్యాండిల్ యూత్ వాలంటరీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-జగ్గంపేట: క్యాండిల్ యూత్ వాలంటీ ఆర్గనైజేషన్ చైర్మన్‌చే చైర్మన్ జుత్తుక నాగేశ్వరరావు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చైర్మన్ నాగేశ్వరరావు తల్లి జుత్తుక నూకాలమ్మ 3 వర్ధంతి సందర్భంగా జగ్గంపేటలోని యాచకులకు, బిర్యానీ ప్యాకెట్స్, చిన్నపిల్లలకు పాలు పంపిణీ చేశారు. అలాగే పేదలకు చీరలు, ఫ్యాంట్లు, షర్టు, అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆర్గనైజేషన్ పెట్టిన నాటి నుండి చేస్తున్నానన్నారు. యూత్ సభ్యులు పాల్గొన్నారు.

శానిటేషన్ కార్మికులకు భద్రత కరువు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్

విశాలాంధ్ర-కాకినాడ: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ నగరపాలక సంస్థలో ఆప్కాస్ వర్కర్ నైట్ శానిటేషన్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు ములికి కనక పనిచేయుచున్నది. శనివారం రాత్రి యధావిధిగా కాకినాడలో రామకృష్ణారావుపేటలో నెదర్పల్లి ఎదురుగా మెయిన్ రోడ్డుపై నైట్ సానిటేషన్ విధులు నిర్వహిస్తుండగా ఒక తాగిన వ్యక్తి ములికి కనకను బైక్‌తో ఢీకొట్టడంతో ఆమె కింద పడిపోయింది. ఆమెను వెంటనే అందుబాటులో ఉన్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి జిజిహెచ్‌కు తరలించడం జరిగింది. మున్సిపల్ కార్మికులు ఇచ్చిన సమాచారంతో ఆదివారం ఉదయం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ బృందం ములికి కనకను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన తోకల ప్రసాద్ మాట్లాడుతూ ములికి కనకకు ఈఎస్ఐ ద్వారా తక్షణమే మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని, ఆమెకు తలకు బలమైన గాయం తగిలిందని, ఎడమ కాలు విరిగిందని, గాయాలు ఎక్కువగా తగిలాయని మెరుగైన వైద్య చికిత్స చేయించేందుకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ తక్షణమే స్పందించాలని ప్రసాద్ అన్నారు. మద్యం మత్తు మైకులో బైక్ నడుపుతు బైక్‌తో గుద్దిన నందిక మణికంఠ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి తన బైక్ లైసెన్స్ రద్దు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయాలని ప్రసాద్ అన్నారు. నైట్ శానిటేషన్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రాణాలకు భద్రత కరువైందని, నైట్ సానిటేషన్ చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రేడియం జాకెట్లు ఫ్యాంట్లో, షర్టు మంజూరు చేయాలని, నైట్ సెక్యూరిటీ గార్డ్స్‌ని కూడా నియమించాలని, ములికి కనక లంటి మరో ఏ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇలాంటి సంఘటన జరగకుండా కాకినాడ స్మార్ట్ సిటీలో నగరపాలక సంస్థ కమిషనర్ భద్రతా చర్యలు చేపట్టేందుకు అధికారులకు ఆదేశాలు ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు, బంగారు రాజేష్, నైట్ శానిటేషన్ నాయకులు సత్యనారాయణ, దుర్గారావు, సత్యనారాయణ, వారికి మద్దతుగా జిజిహెచ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ సెక్రెటరీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

లాభసాటి వ్యాపారం టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-రావులపాలెం: గత నాలుగేళ్ల వైసీపీ పాలనతో రాష్ట్రంలో 93 శాతం మంది రైతులు అప్పుల్లో కూరుకు పోయారని, ఒక్కో రైతు కుటుంబంపైనా సగటున రూ.2,45,554 అప్పు ఉన్నట్టు జాతీయ గణాంకాలు చెబుతున్నాయని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు అన్నారు. టీడీపీ మేనిఫెస్టోలో అన్నదాతలకు ప్రతీ ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద చంద్రబాబు చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి బండారు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల పేరుతో ఆర్భాటం చేసిందే తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన వైఫల్యాలతో రైతులను నిండా ముంచారని ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోలు, రైతులకు యంత్ర పరికరాల పంపిణీ ఇలా రైతులకు ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రైతులకు కులాలు ఆపాదించిన చరిత్ర జగన్ ప్రభుత్వానిదని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో 9 సార్లు తుఫానులు వచ్చి 50 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే అరకొరగా మాత్రమే పరిహారం చెల్లించారన్నారు. పంటల బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరి బిగిస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి రెడ్డి చెప్పేది ఒకటి, చేసేది ఒకటనీ ఎద్దేవా చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు విడనాడి కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని, పంట నష్ట పరిహారం చెల్లింపులతో పాటు పంట ఉత్పత్తులకు తగిన మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేసారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి రైతు కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామని టీడీపీ మేనిఫెస్టో విడుదల చేయడం పట్ల రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. లాభసాటి వ్యవసాయం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, మళ్ళీ ఆ రోజులు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేసారు. అలాగే రాష్ట్ర తెలుగురైతు అధికార ప్రతినిధి ఆకుల రామకృష్ణ, నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు తీవ్రంగా అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభి రామారావు,కేతా శ్రీనివాసరావు, కాసా విజయసాగర్, పడాల బులి కొండారెడ్డి, జక్కంపూడి వెంకటస్వామి, కంఠంశెట్టి శ్రీనివాసరావు, సయ్యపరాజు రామకృష్ణంరాజు, వెలగల శ్రీనివాసరెడ్డి, గుర్రాల నాగభూషణం, యర్రంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులతో బీజేపీ సమావేశం

విశాలాంధ్ర-అమలాపురం: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా అమలాపురం పార్లమెంటు వ్యాపారస్తులు బిజెపి సీనియర్ నాయకులు సమావేశం ఆదివారం అమలాపురం ప్రెస్ క్లబ్ హాల్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రి చిట్టిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ 9 సంవత్సరాలు పాలన, విజయాలు గురించి వ్యాపారస్తులతో చర్చించారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు మరియు గతంలో బిజెపికి విశేష సేవలు అందించిన వారితో సమావేశమై వారి అనుభవాలు, సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ అయ్యాల బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి అడబాల సత్యనారాయణ, వల్లభనేని రవీంద్ర, ఇల్ల వెంకటేశ్వరరావు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యనమదల రాజ్యలక్ష్మి, దాకే వెంకట్రావు, సీనియర్ నాయకులు వీరధన్వంతరీ, రేవు రాజేంద్ర, సంసాని రత్నకుమార్, అల్లూరి సత్యనారాయణ రాజు, తాడి రామకృష్ణ, కొరవటి శర్మ, నంద్యాల సత్యానందం, పద్మిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు వలంటీర్లు

విశాలాంధ్ర-ముమ్మిడివరం: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వాలంటీర్లు వారధులని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పేర్కొన్నారు. మహిపాలచెరువు లోని హెటల్ గ్రాండ్ పార్క్ నందు కాట్రేనికోన, ముమ్మిడివరం మండలాల వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ గ్రామ వాలంటీర్లకు సేవామిత్ర, సేవరత్న, సేవావజ్ర పుష్కరాల అవార్డ్స్ ప్రధానోత్సవం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నది వాలం టీర్లేనని సొంత ఊరిలో సేవ చేసే అవకాశం వాలంటీర్లకు మాత్రమే దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రమణారావు పరామర్శ

విశాలాంధ్ర-ఉప్పలగుప్తం: గొల్లవిల్లి గ్రామానికి చెందిన నవ చైతన్య దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు, వైఎస్సార్ సిపి నాయకుడు దేవరపల్లి వెంకటేశ్వరరావు మేనల్లుడు గెద్దం ధనరాజు(26) ఇటీవల అనారోగ్యంతో ఆకస్మిక మృతి చెందాడు. మృతుని తండ్రి లక్ష్మణరావు కుటుంబ సభ్యులను ఆదివారం అమలాపురం నియోజకవర్గం వైఎస్సార్ సిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.చిన్న వయసులో ధనరాజు మృతి చెందడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులకు రమణారావు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్ సిపి నాయకులు జొన్నాడ చిన్ని, గంటా ప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, కుంచే అర్జున్, నాగాబత్తుల రాజ్ కుమార్, పోలినాటి భీమేష్, పరమట రాజేష్, దోనిపాటి రాంబాబు, జూనియర్ జగన్ రాజశేఖర్, దేవరపల్లి నాగబాబు, ములపర్తి నవీన్, పరమట మురళి పాల్గొన్నారు.

వారాహి యాత్ర పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-శంఖవరం: వారాహి యాత్ర పోస్టర్ ఆదివారం జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా విడుదల చేసినట్లు ప్రతిపాడు నియోజకవర్గ జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ తెలిపారు. జూన్ 14వ తేదీన జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనం చేసుకుంటారన్నారు. అనంతరం మొట్టమొదటిగా కత్తిపూడిలో భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. యాత్రకు సంబంధించి చర్చించినట్లు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను అధ్యయనం చేసి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కెకె తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధ్వర్యంలో ఒమ్మంగిలో ఏరువాక

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: టీడీపీతోపూ రైతులకు అన్ని విధాల మేలు చేకూరుతుందని ఆ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. ఆదివారం మండలంలోని ఓమ్మంగి గ్రామంలో ఏరువాక కార్య క్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టోలో రైతులకు ఏడాదికి రూ.20 వెలు ప్రకటించడం అర్హనీయమన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా మోసం చేసిందన్నారు. రైతులను ఆదుకునే సామర్థత నదులు అనుసంధానం ద్వారా ప్రాజెక్టులను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబునాయుడు కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఏరువాక పౌర్ణమి, రైతులకు సన్మానం

విశాలాంధ్ర-అంబాజీపేట: కోనసీమ ఆహారనిధి మరియు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబాజీపేట మండలం ఇరుసుమండ గ్రామంలో వ్యవస్థాపక అధ్యక్షులు వీరంశెట్టి సతీష్ అధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా రైతులందరూ కలిసి అల్పాహార విందు స్వీకరించారు. అనంతరం వేద మంత్రాలతో ట్రాక్టర్‌కి, వ్యవసాయ పనిముట్లకి పూజ చేసి 15 మంది రైతులకు పంచె, కండువా, పండ్లు బహుకరించారు. దేశానికి వెన్నుముక రైతు, రైతులు సుభిక్షంగా ఉండి పంటలు పండాలి. ధాన్యాగారాలు నిండాలి. రైతు పది వేళ్ళు మట్టిలో వెళితే, మన అయిదు వేళ్ళు నోట్లోకి వెళ్తాయి అని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు రామకృష్ణ పరమహంస, రంకిరెడ్డి కాశీ, విజయరావు, ఏడుకొండలు, శర్మ సభ్యులు వీరంశెట్టి పవన్ గంగరాజు, శివరామకృష్ణ వీరు గట్టెం, బందారు సురేష్, చీకట్ల కిరణ్, మహేష్, అయ్యప్ప పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన పెనికేరు స్థానికులు

విశాలాంధ్ర-రావులపాలెం: ఆలమూరు మండలం పెనికేరు గ్రామానికి చెందిన పలువురు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కాపు, బీసీ సామాజిక వర్గానికి చెందిన పలువురు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి ఆకుల రామకృష్ణ, నియోజకవర్గ పరిశీలకుడు,రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, కోనా దత్తుడు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శోభయాత్ర

విశాలాంధ్ర-అనపర్తి: స్థానిక శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి దివ్య ఆలయ జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం ప్రొఫెసర్ వేదస్తం శ్రీ విష్ణు భట్టాచార్యులు (తిరుపతి), బ్రహ్మశ్రీ మిక్కిలి దుర్గయ్య శాస్త్రి పర్యవేక్షణ,పాణింగిపల్లి రామకృష్ణ ఆచార్యులు (రాము) అర్చకత్వ నిర్వహణలో శాంతి హెూమం, యజమాన ఆశీర్వచనం, ప్రసాద వినియోగం నిర్వహించారు. మధ్యాహ్నం గ్రామోత్సవంలో భాగంగా మంగళ వాయిద్యాలు, అశ్వరథ వాహనాలు, కేరళ వాయిద్యాలు, కోలాట నృత్యాలు, బాణా సంచాలతో పురవీధుల్లో అత్యంత వైభవంగా శ్రీదేవి భూదేవి జనార్ధన స్వామి శోభయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణా రెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్), జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లమిల్లి బుల్లి మోహన్ రెడ్డి, జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి కర్రి ధర్మారెడ్డి (దొరబాబు), ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, నల్లమిల్లి మునీశ్వర రెడ్డి, నల్లమిల్లి సీతారామారెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త తేతలి నారాయణరెడ్డి, శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ వారా కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ప్రశాంతంగా జేఈఈ అడ్వాన్స్డ్ ఎగ్జామ్స్



విశాలాంధ్ర - గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఇంజనీరింగ్ కళాశాలలలో నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు క్యాంపస్ ఇంచార్జ్ డా మేడపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం పరీక్షలకు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సెంటర్ నందు 150 మందికి గాను 144 మంది హాజరవగా 6గురు హాజరుకాలేదు. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ నందు 150కి గాను 142 మంది హాజరై 8 మంది హాజరుకాలేదు. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల 80 గాను 78 మంది హాజరైనట్టు ఇద్దరు హాజరు కాలేదు అని తెలిపారు. టెస్ట్ సెంటర్ అడ్మిన్‌గా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు ఎం రాజబాబు, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ కళాశాలకుటి శ్రీనివాసులు, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు వీర ప్రసాద్‌లు పర్యవేక్షించారు. చీఫ్ సూపెరెంటిండెంట్‌గా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ డా ఎమ్ శ్రీనివాసరెడ్డి, డా డోలా సంజయ్, ఎస్ డా ఆదిరెడ్డి రమేష్‌లు ఆధ్వర్యంలో మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా డి.బి.ఆర్ కృష్ణంరాజు బాధ్యతలు స్వీకరించారు కృష్ణంరాజు పెనుగొండ మండల పరిషత్తు పర్యవేక్షణ అధికారిగా పనిచేశారు పదోన్నతిపై దేవరపల్లి మండల పరిషత్ అభివృద్ధికారిగా వచ్చారు ప్రస్తుత ఇన్చార్జి ఎంపీడీవో గా ఉన్న కొల్లూరి ఉమామహేశ్వర శర్మ చాగల్లు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో అన్ని గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటానన్నారు.

కోడిపందేల శిబిరంపై పోలీసులు దాడి

విశాలాంధ్ర-జగ్గంపేట: మండలంలోని మర్రిపాక కొబ్బరి తోటలో రహస్యంగా అడుతున్న కోడిపందాలపై పోలిసులు దాడి చేశారు. జగ్గంపేట ఎస్ఐ విద్యాసాగర్‌కు వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో కోడి పందాలపై దాడి చేసి నలుగురుని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ. 3100 సీజ్ చేశామని, వీరిని పెద్దాపురం కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ తెలిపారు.

వైభవంగా గరుడోత్సవం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లిలో గల శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి గరుడోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది స్వామివారికి ప్రత్యేక పూజలు అమ్మవారికి కుంకుమ పూజలు విశేష పూజలు నిర్వహించారు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళా భక్తులు శ్రీవారి ఆలయ మండపం వద్ద వివిధ పూజలు వ్రతాలు నిర్వహించారు అనంతరం స్వామివారి ఉత్తర ద్వారం నుండి మాడవీధులలో గరుత్మంతుని వాహనంపై ఊరేగారు ఇటీవల శ్రీవారి మాడవీధు లను అత్యంత సుందరంగా భక్తులు కోలాటాలతో స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు భక్తులు మహిళా భక్తులు ఆలయ నిర్మాణంలో దాతలు ప్రముఖులు ఉత్సవంలో పాల్గొన్నారు.

గోశాల ఆధ్వర్యంలో వంటింటి ఉత్పత్తుల పంపిణీ

విశాలాంధ్ర-అమలాపురం: దక్షిణాది రాష్ట్రాలలో వంటింటి ఉత్పత్తులలో 70 సంవత్సరముల సుదీర్ఘ అనుభవం కలిగిన మద్రాస్ సాంబార్ మసాలా 777 కంపెనీ అమలాపురం శ్రీ విశ్వంభర ఏజెన్సీ వారి ప్రోత్సాహంతో ఆదివారం 800 గులాబ్ జామున్స్ ప్యాకెట్లు 400 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక ముమ్మిడివరం గేటువద్ద శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రలో 12 వేల రూపాయల విలువైన నన్నారి షర్బత్ ఔషధంతో పాటు ఓషధీకృత రాగిజావను అందించినట్లు ఆ సంస్థ ఉభయ రాష్ట్రాల ప్రతినిధి మహ్మద్ సుభాన్ తెలిపారు. కార్యక్రమంలో అక్షయపాత్ర సభ్యులు చవటపల్లి అన్నపూర్ణ, సూర్య భాస్కర్, తేజస్వి, పోతురాజు కనకదుర్గ, చాగంటి వర ప్రసాద్, నందు, నూకల ప్రసాద్, కుమారి, లింగోలు విస్సు, రామసాయి, లక్ష్మణసాయి, యశ్వంత్, వల్లి, గుప్తా, ఆర్. బంగార్రాజు సేవలందించారు.

దుర్వసనాలకు బానిసలవకూడదు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: యువత దుర్వ్యసనాలకు బానిసలు అవ్వకుండా తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ సూచించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పోతులూరులో నిర్వహించిన వారధి అనే అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిదిగా కాకినాడ జిల్లా ఎస్పీ ఎం సతీష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రస్తుత పరిస్తుల్లో పిల్లలు మాదక ద్రవ్యాలకు, సైబర్ నేరాలకు ఏవిధముగా ఆకర్షితులు అవుతున్నారో, పిల్లలను వాటి బారిన పడకుండా ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవాలో, వాటిలో తల్లి దండ్రుల పాత్ర గురించి సాంకేతిక పరిజ్ఞానంతో గల వీడియో ప్రొజెక్టర్ ద్వారా అందుకు సంబందించిన చిత్రాలను, వ్యాసాలను ప్రదర్శించి, ప్రజలకు సులువుగా అర్థమయ్యే రీతిలో వివరించియున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం పవన్ కుమార్, గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగులపల్లి బాబ్జి, ఎంపీటీసీ ఎం ఏసుబాబు, ఉప సర్పంచ్ బర్ల చక్రం, పంచాయతీ వార్డు మెంబర్లు, పోలీస్ సిబ్బంది గ్రామ సచివాల మహిళా పోలీసులు ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళలు కూడా హాజరయ్యారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర-సామర్లకోట: కరాటే అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభను కణపరచిన విద్యార్థులను అభినందించే కార్యక్రమం స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ఆదివారం జరిగింది. ముందుగా రైలు ప్రమాద సంఘటన మృతి చెందిన వారికి మౌనం పాటించే సంతాపం తెలియజేశారు. స్థానిక కరాటే కోచ్ డి శంకరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిత్తులూరీ వీర్రాజు(రాజా), భారత్ మాతా సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొరకపూడి చిన్నయ్య దొర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామర్లకోట నుంచి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనపరచి పథకాలు సాధించడం ఎంతో అభినందనీయమన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి దశాబ్ద కాలం పైబడి ఉచితంగా విద్యార్థులకు కరాటే ఆంధ్రప్రదేశ్ చీఫ్ గా వ్యవహరిస్తూ విద్యార్థులు మానసిక ధైర్యాన్ని నింపుతున్న కోచ్ శంకర్ సేవలను వారు కొనియాడారు. రానున్న రోజుల్లో ఇలాంటి పథకాలు మరిన్ని సాధించి రాష్ట్రానికి సామర్లకోట పట్టణానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మే నెల 26 నుంచి 28వతేదీ వరకు విశాఖపట్నంలో జరిగిన ఇండోనేపాల్ అంతర్జాతీయ పోటీల్లో విద్యార్థుల ప్రతిభకు పాటు పడిన ఉభయ తూర్పుగోదావరి జిల్లాల కరట కోట్ మాస్టర్లు బద్రి, కామేష్, ప్రసన్న, భద్రరావులను పూలమాలలు జ్ఞాపికలతో కోచ్ శంకర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించి గౌరవించారు. అలాగే కార్యక్రమంలో ముఖ్య అతిథులను కోచ్ శంకర ఆధ్వర్యంలో దుస్సాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కరెంటు పోటీల్లో పథకాలు సాధించిన 68 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు పథకాలను అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు సుధారాణి, ఫాస్ట్ ప్రెసిడెంట్ గుండు శంకరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు మేకా శ్రీనివాసరావు, పెద్దాపురం-సామర్లకోట రోటరీ క్లబ్ ఫాస్ట్ అధ్యక్షులు, చాచా విద్యానికేతన్ కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ రెడ్డి లోవకుమారి, నాయకులు మూర్తి, టీవీ రమణ, బి రామారావు, గోపాల్, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - రాజానగరం: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాలభివృద్ధి చెందడమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని జిల్లా వైసీపీ అధ్యక్షులు,నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు.మండలంలోని నరేంద్రపురం గ్రామంలో ఆదివారం జరిగిన గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పర్యటించారు.దీనిలో భాగంగా గ్రామ విధుల్లో పర్యటిస్తూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత పాలనకు కేరాఫ్ అడ్రస్ జగనన్న పాలన ఉందన్నారు.గడిచిన నాలుగేళ్ల పాలనలో రు:7.5 కోట్లతో పెద్ద ఎత్తున గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.అందులో భాగంగా గ్రామంలో రెండు సచివాలయ భవనాల నిర్మాణం,రెండు వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ నిర్మాణం,రెండు రైతు భరోసా కేంద్రాల నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన పాలన అందించడం జరిగిందన్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున సి.సి రోడ్ల, సిసి డ్రైన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని గ్రామంలో ఇంకా ఎక్కడైనా అవసరం ఉన్న యెడల నిర్మించే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో గ్రామాలలో ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అందులో భాగంగా నరేంద్రపురంలో కూడా ఆలయ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద,నాయకులు గండి నాని బాబు,ఆకుల శ్రీను,అడబాల చిన్నబాబు,దంతులూరి రవివర్మ,కుందేటి ప్రసాద్,పంపాన శ్రీనివాస్,ప్రగాడ రామచంద్ర రావు,ప్రగడ శివ నారాయణ,ప్రగడ రాంబాబు,ఎంపీటీసీ తంగెళ్ల చిలకమ్మ,తంగేళ్ల వెంకటరావు,వీర రాఘవులు బేధంపూడి సూర్యరావు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర-కొవ్వూరు: మునిసిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రచార జాత డిమాండ్ చేసింది. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజా ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ పట్టణాల పరిశుభ్రతకు పాటుపడుతున్న మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని క్లాప్ ఆటో డ్రైవర్లకు నెలకురు.18500 జీతం పిఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పూజారి వాసు అధ్యక్షత వహించారు. రాష్ట్ర జాత బృందం నాయకులు ధనాల వెంకటరావు, బి. సోమయ్య తదితరులు పాల్గొన్నారు.